చంద్రబాబు పని అయిపోయింది

- కుప్పంలోనూ ఘోర ఓటమి తప్పదు
- దోపిడీ దారుడు కాలవ శ్రీనివాసులు
- ప్రతి కార్యకర్తా ఎన్నికల సంగ్రామానికి సిద్ధం కావాలి
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాలగుండ్ల, మెట్టు, పరిశీలకుడు ఎంఆర్‌సీ, జిల్లా అధ్యక్షుడు



సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు , పరిశీలకుడు ఎమ్మార్సీ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా

రాయదుర్గం: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వెంటిలేటర్‌పై ఉంది.. దాన్ని ఎలాగైనా బతికించుకోవాలనే తపనతో అన్నీ పార్టీలూ జతకట్టి, జెండాలు మోసే స్థితికి ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు దిగజారిపోయాడంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాలగుండ్ల శంకరనారాయణ, మెట్టు గోవిందరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్టీ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవ శివప్పతో కలిసి రాయదుర్గం, రూరల్ ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పని అయిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలోనూ ఘోర ఓటమి తప్పదన్నారు. రాష్ట్ర ప్రజలు 14 ఏళ్ల అధికారమిచ్చినా చెప్పుకోవడానికి ఒక్క పథకమూ అమలు చేయలేదన్నారు. 2014 ఎన్నికల్లో వందలాదిగా హామీలు ఇచ్చి, వాటిని తుంగలో తొక్కారన్నారు. మళ్లీ అలాంటి హామీలతో కూటమిని కలుపుకొని ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ఈ సారి ఇంటికో కారు, ప్రతి మహిళకూ బంగారం వడ్డానం ఇస్తామన్నా ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. నాటి జన్మభూమి కమిటీలాంటి రాక్షస పాలన వద్దే వద్దంటూ ప్రజలంతా చేతులెత్తి మొక్కుతున్నారని అన్నారు. ప్రజలు కొట్టే సూపర్ సిక్స్‌కు టీడీపీ పూర్తిగా మడతెట్టుకుపోతుందన్నారు.

కాలవ శ్రీనివాసులు దోపిడీదారుడు..

మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఇసుక, మట్టి, నీరు–చెట్టులో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డాడని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఆరోపించారు. స్వార్థ రాజకీయాలకు కాలవ పరాకాష్టగా నిలిచాడని ధ్వజమెత్తారు. బీసీల్లో తానొక్కడినే ఎదగాలన్న గర్వం ఆయనలో ఉందన్నారు. కాలవ ఓడితేనే రాయదుర్గం బాగుపడుతుందన్నారు.

తోడేళ్లన్నీ ఏకమై దూసుకొస్తున్నాయి..

రాయదుర్గంలో తోడేళ్లన్నీ ఏకమై వైఎస్సార్‌సీపీ వైపు దూసుకొస్తున్నాయని, వారి అక్రమ కలయికను ప్రజలంతా గమనించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడవడం అంటే తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టేనని విమర్శించారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని పార్టీ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి అన్నారు. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు లాంటి వారని, వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో రాయదుర్గాన్ని రోల్ మోడల్‌గా మారుస్తామన్నారు. ఎన్నికల సంగ్రామానికి ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు పామిడి వీరాంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, చేనేత, జౌళీ విభాగం జిల్లా అధ్యక్షులు నాగప్ప, అన్ని వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీస్టాల్‌లో సరదాగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు



కళ్యాణదుర్గంలో టీ స్టాల్‌లో స్థానిక నాయకులతో కలిసి టీ సేవిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

కళ్యాణదుర్గం: అనంతపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య గురువారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. సరదాగా టీ స్టాల్‌లో ఇద్దరు అభ్యర్థులు టీ సేవిస్తూ ఓటర్లతో కులాసాగా గడిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కంబదూరు: స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో 2024–25వ విద్యా సంవత్సరం 6వతరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఎస్‌ఓ రూపు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 11 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్లుప్తంగా

టీడీపీకి ఎదురు దెబ్బ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్ రెడ్డి

కూడేరు: మండలంలోని చోళ సముద్రానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ కుమార్ రెడ్డి సమక్షంలో అనంతపురంలో గురువారం పార్టీలో చేరారు. ప్రణయ్ రెడ్డి కండువాలు వేసి, వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొరిసే జయప్ప, ప్రమీల, దుద్దెకుంట మధు, పెయింటర్ నాగరాజు, తిప్పయ్య, రామాంజనేయులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు గంగాధర్, దేవేంద్ర, అశోక్, రవిబాబు, వెంకటేష్, సూరప్ప ,తిప్ప య్య, శీనప్ప .ధనుంజయ్య, బాలరాజు పాల్గొన్నారు.

ఆవులెన్న మాజీ సర్పంచ్ కుమారుడి మృతి



నరసింహులు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

బెళుగుప్ప: ఆవులెన్న గ్రామ మాజీ సర్పంచ్ నారాయణస్వామి కుమారుడు నరసింహులు (38) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. దీంతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి గ్రామానికి వెళ్లి నరసింహులు మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షులు పురుషోత్తం, రాజులు కూడా ఉన్నారు.

ప్రతి ఇంటికీ లబ్ధి



ఎరడి కెరలో ప్రచారం చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : వైఎస్సార్‌సీపీతోనే ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని మహిళా నాయకురాలు చందనశివాజీ అన్నారు. గురువారం మండలంలోని ఎరడికెర, పడమటి కోడిపల్లి, పొబ్బర్ల పల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. సర్పంచ్ అంజినమ్మ , ఎంపీటీసీ మారుతమ్మ, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు నజీర్, ఎల్లప్ప, ఏసేప్, రవికుమార్, జానీ , ఆనంద, గోపాల, మల్లేష పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్



కారు డిక్కీలో సోదా చేస్తున్న ఎంసీసీ అధికారి ముస్తఫా కమాల్ బాషా

కూడేరు: ఎన్నికల సంఘం అధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలు కంటే ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్తూ పట్టుబడితే సీజ్ చేస్తామని మండల మోడల్ ప్రవర్తనా నియమావళి అధికారి (ఎంసీసీ) ముస్తఫా కమల్ బాషా హెచ్చరించారు. గురువారం ఆయన మండలంలోని అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేశారు. కార్లు, జీపులు, వ్యాన్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ఎక్కువ మొత్తాన్ని ద్విచక్ర, ఇతర వాహనాల్లో తీసుకెళ్లేటప్పుడు అందుకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజశేఖర్, సిబ్బంది ఇషాన్, బాషా పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహన తనిఖీలు

ఉరవకొండ: ఎన్నికల నేపథ్యంలో అనంతపురం – బళ్లారి 42వ జాతీయ రహదారిపై అణువణువునా నిఘా బృందాలు (ఫ్లయింగ్ స్క్వాడ్లు) గురువారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఓటర్లను మభ్యపెట్టేందుకు డబ్బు, మద్యం తరలిస్తే అలాంటి చర్యలు తప్పవన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్తే అక్రమ రవాణాగా పరిగణిస్తామన్నారు. ఏఎస్ఐ అజాద్, బూదగవి వీఆర్‌ఓ కృష్ణకీర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్మాస్ హుసేనీ దర్గాలో ఫాతెహాలు



ప్రత్యేక అలంకరణలో స్వామి సమాధి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. గురువారం స్వామివారం కావడంతో భక్తులు స్వామి దర్శనార్థం ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



24వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

- ప్రచారంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, రంగయ్య

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని, సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించాలని అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. గురువారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 20,24 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ చేసిన సంక్షేమంపై ప్రజలకు వివరించారు. మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా దుకాణాలు, టీ స్టాల్స్, హోటళ్లు, ప్రధాన వీధులలో ఓటర్లకు టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య తేడాలను వివరించే కరపత్రాలను అందించారు. మరోసారి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకొస్తేనే పేదలకు మరింత సంక్షేమం అందుతుందన్నారు. చంద్రబాబు, పవన్‌లు బీజేపీతో జతకట్టినా ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. వై నాట్ 175 దిశగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, తాలూకా కురబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయంఫణి, ఆయా వార్డుల కౌన్సిలర్లు లక్ష్మన్న,అర్చన, పరమేశ్వరప్ప, కంబదూరు జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, సీనియర్ నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు, బొమ్మయ్య, గుప్తా, గోళ్ల సూరి, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్, సురేష్, నరేంద్రరెడ్డి, రేవన్న గౌడ్, ఎంఎస్ రాయుడు, పరంధామరెడ్డి, మల్లికార్జున, శ్రీకాంత్‌రెడ్డి, షేక్షావలి, బిక్కినాగలక్ష్మి, ఎర్రిస్వామి, జైపాల్‌రెడ్డి, రామకృష్ణ, రఘు, రాజగోపాల్, హేమ, దివ్య నాయకులు శ్రీకాంత్, రాజు, రాము, హరి, బిక్కిహరి, జాకీర్, జోసెఫ్ కిశోర్, రామిరెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతికి నివాళులర్పించిన ఎంపీ



కంబాలపల్లిలో లక్ష్మమ్మ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ భౌతికకాయానికి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య నివాళి అర్పించారు. గురువారం మండలంలోని కంబాలపల్లిలో లక్ష్మమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ గ్రామానికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. గ్రామంలో గత నలభైఏళ్ల మృతురాలి భర్త అయ్యప్పరెడ్డి సర్పంచ్‌గా పనిచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, నాయకులు శివారెడ్డి, హరినాథ రెడ్డి, ముత్యాలు, రామకృష్ణ, బొమ్మజ్జి రమేష్, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, సర్పంచ్‌లు సత్యరెడ్డి, వన్నూరురెడ్డి, నాయకులు ప్రసాద్ రెడ్డి, సుదర్శన రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ

శెట్టూరు: మండలంలోని లక్ష్మంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వన్నూరుస్వామిని ఎంపీ తలారి రంగయ్య పరామర్శించారు. సీనియర్ నాయకుడు వన్నూరుస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ.. అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, సర్పంచ్ చిట్టమ్మ నాయకులు రామకృష్ణ, ముత్యాలు, బొమ్మజ్జి రమేష్, హరినాథ రెడ్డి, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, నాగేంద్ర, విరుపాక్షి, హిమామ్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణీ సుస్మిత



మాట్లాడుతున్న ఆర్డీఓ రాణీ సుస్మిత

కళ్యాణదుర్గం: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ రాణీ సుస్మిత హెచ్చరించారు. గురువారం స్థానిక ఆర్డీఓ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించడానికి 72 గంటల సమయం ఇచ్చామన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఇళ్లు, దుకాణాల వద్ద బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించుకోవాలన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న వాటిని కూడా ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చుల కింద జమ చేస్తామని ఆర్డీఓ తెలిపారు. ఏవైనా ప్రలోభాలు, ఎన్నికల నిబంధనలు ఉల్లఘించినట్లయితే, అలాంటి వారి వివరాలను ఫొటో, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. 60 నిమిషాల వ్యవధిలో రిటర్నింగ్ అధికారి పరిధిలో, 100 నిమిషాల వ్యవధిలో జిల్లా ఎన్నికల అధికారి పరిధిలో ఫిర్యాదు క్లోజ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి అఫిడవిట్‌ను అప్‌లోడ్ చేసి ఆన్‌లైన్ పేమెంట్ చేయొచ్చన్నారు. నామినేషన్లు ఏప్రిల్ 18 నుంచి 25 వరకు తీసుకోబడతాయన్నారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు సమయం ఉంటుందన్నారు. 26న స్క్రూట్నీ ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ సమయంలో పార్టీ సింబల్ లేని కండువాలతో రావాలన్నారు. ఈ సారి అభ్యర్థుల సోషల్ మీడియా వివరాలను కూడా పొందుపరచాలని చెప్పారు. ఇప్పటికే ఫారం–7, ఫారం–8ను పూర్తిగా నిలిపివేశామన్నారు. కొత్తగా ఓటరు నమోదు కోసం ఫారం –6 తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల కమిషనన్ ఫారం–12డీని కొత్తగా తీసుకువచ్చిందన్నారు. 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించిందన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



కవాతులో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాసులు

రాయదుర్గం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు అందరూ సహకరించాలని కళ్యాణదుర్గం డీఎస్పీ బీ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాత్రి అర్బన్, రూరల్ సీఐలు శ్రీనివాసులు, ప్రసాద్‌బాబుతో కలిసి పట్టణంలోని బాలగంగాధర్‌తిలక్ పాఠశాల నుంచి వినాయక సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ దాటుకొని స్థానిక పోలీస్ స్టేషన్ వరకు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. సీఐలతో కలిసి డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ముగిసే వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందని హెచ్చరించారు. డివిజన్ వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాల్లోనూ పోలీసు కవాతు, కాటన్ సెర్చ్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే 17 కర్ణాటక అంతరాష్ట్ర చెక్‌పోస్టులు నెలకొల్పి మద్యం, అక్రమంగా తరలించే డబ్బు కట్టడికి చర్యలు చేపట్టామన్నారు.

రాబోవు ఎన్నికల్లో విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి



మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఉంతకల్లు నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

- రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

బొమ్మనహాళ్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం మండలంలోని ఉద్దేహాళ్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి, మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలపాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి, మాజీ ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజనేయులు, వెస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, పయ్యావుల సత్యన్న, మాజీ ఎంపీపీ లాలుసాబ్, వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, వీరన్నగౌడ్ కృష్ణ, ఆంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జయరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీ చేరికలు

మండలంలోని ఉద్దేహాళ్‌కు చెందిన 80 కుటుంబాలు టీడీపీని వీడి గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కండువా వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పునీల్, కుమార్, దేవేంద్ర, సుకుమార్, బాబు, గొసిద్ధ, మారుతి, హనుమంతు, రామాంజి, వన్నూరుస్వామి, దేవప్ప, సురేష్, హనుమంతు, నాగరాజు, మెండి గంగాధర, శీన, వన్నూరుస్వామి, వీరేష్, వన్నూరు వన్నూరుస్వామి, కారేకంటి రామంజి ,ఎస్సీ కాలనీకి చెందిన కరుకుముక్క వన్నూరుస్వామి, తిమ్మరాజు, ఇష్కాక్, వీరేష్, దుర్గన్న, హనుమంతు, ఓముషి, విజయ్, మహేంద్ర, భునేష, పరమేష్, కృష్ణ, చలమంద, వన్నూరుస్వామి, అంజి, గంగన్న, శరణపప్ప, హనుమంతరాయుడు, మల్లికార్జున, అనిల్ తదితరులకు మెట్టు గోవిందరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సొంత గూటికి ఉంతకల్లు నాయకులు

మండలంలోని ఉంతకల్లుకు చెందిన నాయకులు, కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరారు. కొద్ది రోజుల క్రితం టీడీపీ నాయకులు వీరిని బలవంతంగా టీడీపీలో చేర్చుకున్నారు. గురువారం ఉంతకల్లుకు చెందిన రేవన్న, రాజశేఖర్, నాగరాజు, స్వామి, నాగప్ప, గాదిలింగ, తిప్పేస్వామి, వసికేరి, గాదిలింగ, నాగభూషణం, సూరి, లాలెప్ప, భరమన్న, ఎర్రిస్వామి, హనుమేష్, హనుమంతప్ప, ఎర్రిస్వామి, చాకలి హనుమంత, మాదేవి హనుమంత, అంజిని, నాగిరెడ్డి, రోషన్, దేవన్న, బసవ, మంజు, 30 కుటుంబాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి, పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, పయ్యవుల సత్యన్న, కందేపల్లి రమేష్ , కురుబ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర, నాయకులు ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, దాన్‌రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

పొలం సర్వే విషయంలో వాగ్వాదం



అయ్యగార్లపల్లిలో పోలీసులను ప్రశ్నిస్తున్న రైతులు

శెట్టూరు: మండలంలో అయ్యగార్లపల్లిలో పొలం సర్వే విషయమై రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామంలో గ్రామంలోని సర్వే నంబర్ 285లో 28.27 ఎకరాల భూమిని సుమారు 12 మంది రైతులు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు. అయితే గ్రామానికి చెందిన రాధాకృష్ణ ఈ భూమి తన పేరిట ఉన్నట్లు పత్రాలు పొందారు. అయితే గురువారం అదే భూమిని సర్వే చేయడానికి పోలీసులు, డీఏ సుబ్రమణ్యం, సిబ్బందితో కలిసి వెళ్లారు.విషయం తెలుసుకున్న రైతులు సాగులో ఉన్న భూమిని ఎలా సర్వే చేస్తారని సిబ్బందిని అడ్డుకున్నారు. ఏళ్ల తరబడి ఈభూమిని సాగు చేసుకుంటున్నామని, తహసీల్దార్‌కు కూడా తెలియకుండా ఎలా సర్వే చేస్తారని నిలదీశారు. దీంతో సర్వే చేసేందుకు కోర్టు ఆర్డర్ ఉందని పోలీసులు చెప్పారు. తాము కూడా కోర్టుకెళ్లి ఆర్డర్ తెచ్చుకునే వరకు సమయం ఇవ్వాలని పోలీసులను పట్టుబట్టారు. విషయం తెలుసుకొని అక్కడికెళ్లి వివరాలు ఆరా తీస్తున్న ఓ విలేకరిని బ్రహ్మసముద్రం ఎస్ఐ పరశురాం నిన్ను కూడా కేసులో ఇరికించాలా అని బెదిరించారు. సర్వే విషయాన్ని తహసీల్దార్ శ్రీదేవిని అడగ్గా, తనకు విషయం తెలియదని చెప్పారు. గ్రామంలో ఉన్నతాధికారులు పర్యటించి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

కనుల పండువగా పల్లకీ ఉత్సవం



అలంకరణలో షిర్డీసాయిబాబా

వజ్రకరూరు: స్థానిక షిర్డీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం పల్ల కీ ఉత్సవం కనులపండువగా జరిగింది. రాత్రి శేజేహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నేడు మాజీ ఎమ్మెల్యే పర్యటన

బెళుగుప్ప: ఇంటింటికీ విశ్వన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెళుగుప్ప మండలం రామసాగంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, జెడ్పీటీసీ మమత త్రిలోక్‌రెడ్డి కోరారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి

ఉరవకొండ: ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ తెలిపారు. గురువారం మోపిడి గ్రామ సమీపంలో ఎండకు ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వైద్యులు సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ మాట్లాడుతూ కూలీలు ఎండలో ఎక్కవ సమయం పనిచేయరాదన్నారు. వడదెబ్బ తగిలినప్పుడు వెంటనే చెట్టునీడన సేద తీరి, శరీరాన్ని తడివస్త్రంతో తుడవాలన్నారు. నీరు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగించి, వీలైనంత త్వరగా ఆస్పత్రికి తరలించాలన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

కంబదూరు: ప్రతి ఒక్కరూ ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. గురువారం ఆయన మండలంలోని గూళ్యం, నూతిమడుగు, రాంపురం, తిప్పేపల్లి, వైసీపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున ఎవరైనా గొడవలు, అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ లోకేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మృతి

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలో పారిశుధ్య విభాగం రెగ్యులర్ కార్మికుడిగా పనిచేస్తున్న బాలకృష్ణ (33) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, ఉద్యోగులు, కార్మికులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

నేడు బహిరంగ వేలం

కూడేరు: ప్రసిద్ధి గాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా సామగ్రి విక్రయ దుకాణం, సప్లయర్స్ అద్దె ఇచ్చేందుకు శుక్రవారం ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందని ఈఓ రమేష్ బాబు గురువారం తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

సమయం ఎక్కువ ఉందని అశ్రద్ధ చేయొద్దు

కణేకల్లు: పోలింగ్ సమయం ఎక్కువగా ఉందని అశ్రద్ధ చేయొద్దని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి అన్నారు. గురువారం కణేకల్లులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఎన్నికల ప్రచారంపై ఎంఆర్‌సీ రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, కణేకల్లు వైస్ సర్పంచు పెద్దదేవర నబీసా, యర్రగుంట మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్కే బద్రీ, టీఎస్ఎస్ రౌఫ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని మారెంపల్లి కాలనీకి చెందిన జిలానీ అనే వృద్ధుడు పక్షవాతంతో బాధపడుతుండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయం అందించారు. రూ.12వేల చెక్కు, రూ.8వేల విలువగల నిత్యావసర సరుకులు గురువారం అందించారు. ట్రస్ట్ సభ్యులు తిప్పేస్వామి, హరి, లోకేష్, సురేష్, అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.